PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 32 ఆదివారం, ఆగస్టు 30 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

# 22ఏ భూముల సమస్యలపై పోరుబాట

## సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 22ఏ భూముల వ్యవహారంపై దీక్ష



**హైదరాబాద్,** తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరాటాలకు సన్నద్ధమవుతోంది. క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. మరోవైపు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ లోని అసెంబ్లీ వరకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ 'రైతు యాత్ర' చేపడుతున్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది. ఈ సమావేశంలో 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.పాయల్ శంకర్ 'రైతు యాత్ర'మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

## హిమాలయాల్లో 'మంచు' ముప్పు



**నేపాల్:** నేపాల్‌లో ఇటీవల సంభవించిన హిమానీనద విపత్తు భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. హిమాలయ పర్వతాల్లోని మంచు సరస్సులు బద్దలైతే ఎంతటి విధ్వంసం సంభవిస్తుందో నేపాల్ ఘటన స్పష్టం చేస్తోంది. అదే సమయంలో భారత్?లో కూడా వందల సంఖ్యలో ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో వాటిపై నిరంతర నిఘా, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వే ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలో దాదాపు 7,500 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వీటిలో సుమారు 10 శాతం కంటే దాదాపు 750 సరస్సులు సిక్కింలోనే ఉన్నట్లు అంచనా. వీటిలో 25 సరస్సులను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, మంచు కరుగుదల, వర్షపా తంలో మార్పులు వంటి పరిణామాలు సరస్సులపై ప్రభావం చూపుతున్నాయి.

## తలక్రిందులుగా తపస్సు చేసినా..

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**సూర్యాపేట, ఆగస్టు 29:** ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడు తూ. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తు న్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డితీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఓ మాజీ మంత్రి కోడలిని

# మతం మారమన్నారు

### దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని గత పాలనపై ఫైర్



**అమరావతి :** గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓ మాజీ మంత్రి ఇంట్లోనే మత మార్పిడికి ఒత్తిడి జరిగిందని, ఆయన కోడలే ఈ విషయాన్ని బయటపెట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరకు పర్యటనలో 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఒక మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి, తనను ఇంట్లో మతం మారమని ఒత్తిడి చేస్తే తాను గట్టిగా నిరాకరించానని చెప్పింది. బయట హిందువులుగా చలామణి అవుతూ ఇంట్లో ఇలాంటి పనులు చేశారు. ఇది చాలా తప్పు. విశ్వాసం అనేది వ్యక్తిగతం, కానీ దాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడం దుర్మార్గం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత పాలనలో జరిగిన కొన్ని ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరిగాయని, ఆ పార్టీలో ఉండాలంటే మతమే ఒక కనీస అర్హతగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని చంద్రబాబు ఆరోపించారు. బలవంతపు మత మార్పిడులు మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఇటువంటి చర్యల వల్లే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇటీవల మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కోడలు మేఘన మీడియా ముందుకు వచ్చి సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల

# గడువు పొడిగించండి

- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- ఎస్ఐఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన సీఎం
- ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపణ



**హైదరాబాద్:** సర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్?ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలన్న సీఎం, సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రేవంత్ రెడ్డి లేఖ రాశారు. 4 వారాల గడువు ఇవ్వాలి : ఎస్ఐఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపిన రేవంత్ రెడ్డి, ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపించారు. ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటరు జాబితా చదివించాలని, కనీసం రెండు సార్లు గ్రామ, వార్డు సభల్లో ఓటరు జాబితా చదివించాలని, నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలని సూచించారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమిం చాలని కోరారు. ప్రక్రియను వికేంద్రీక రించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అదనపు ఈఆర్‌వోలను నియమించాలి : పట్టణాల్లో పోలింగ్ బూత్‌ల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. మండల స్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని, హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని లేఖలో పేర్కొన్నారు.

# జీవో 97ను రద్దు చేయాలి



**హైదరాబాద్,** జీవో 97 రద్దు చేయాలని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మాజీ విద్యాశాఖ మంత్రిగా జీవో 97ను రద్దు చేయాలి. పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను ఇంజినీ రింగ్ ఎడ్యుకేషన్‌తో కలిపే ఉంచాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ కిందకు తీసుకు రావొద్దు.. తద్వారా విద్యార్థులకు లేని అపోహ లు ఏర్పడుతున్నాయి. మేం ఇంజినీరింగ్ చదువుకున్నాం.. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు పోతమా..? అనే లేని అపోహ వాళ్ల మనసులోకి వచ్చింది. స్కిల్ యూనివర్సిటీకి దీన్ని అనుసంధానం చేసి పాలిటెక్నిక్ విద్యతోపాటు కొన్ని స్కిల్స్ నేర్పిస్తే వాళ్లకు వెంటనే ఉద్యోగాలొస్తయని ఆలోచన ప్రభుత్వం చేసి.. కానీ విద్యార్థుల ంతా కూడా మేం లేబర్ డిపార్ట్‌మెంట్‌లోకి వెళ్లం,) పాలిటెక్నిక్ అయిపోతే ఇంజినీరింగ్ పోవాల్సినోళ్లం.. వైట్ కాలర్ జాబ్ చేయాల్సినవాళ్లమే తప్ప మేం కిందికి పోమనే ఆలోచనలో ఉన్నరు.. వాళ్లు కూడా కరెక్టే.. కాబట్టి నేను ప్రభుత్వాన్నికోరు తున్నానన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు ఒక కమిటీ కూడా వేశారు. ఆ కమిటీ వీటన్నింటిని కూడా అధ్యయనం చేస్తున్నది.. నేను ఆ కమిటీకి సూచించేది ఒకటే. పాలిటెక్నిక్ విద్యార్థులను టెక్నికల్ ఎడ్యుకేషన్‌లోనే కొనసాగించాలి

## 'ఉగ్రవాద రహిత ప్రాంతం దిశగా

# భారత్ లక్ష్యం'

**హైదరాబాద్:** ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశగా తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎస్?సీఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన శనివారం ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్ పర్యటనకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో ఆయన పర్యటిం చనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియో యెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో మోదీ అధికారిక పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివి టీ, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై మిర్జియోయెవ్‌తో మోదీ చర్చలు జరపనున్నారు. ఈ మేరకు మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు. భారత విస్తృత పొరుగు దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం, మధ్య ఆసియా ప్రాంతంలో సహకారాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనకు



బయల్దేరారు. తొలుత ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్ పర్యటనలో భాగంగా ఆయన లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శి ంచనున్నారని తెలిపారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శిస్తారని వెల్లడించారు. భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు ఈ నిలుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

## ఖర్గే సభా వేదికను

# శుద్ధి చేయడం నేరమే



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన వేదికను శుద్ధీకరణ చేసిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్?సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఉత్తరాఖండ్?లోని హల్ద్వానీలో జరిగిన ఆ ఘటన నేరమని అన్నారు. ఆ వ్యవహారంపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రెస్?మీట్?లో పలు వ్యాఖ్యలు చేశారహల్ద్వానీ రామ్?లీలా మైదానంలో ఆగస్టు 8వ తేదీన ఖర్గే కాంగ్రెస్ సభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం ఆగస్టు 10వ తేదీన కొందరు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఆ ఘటనను ప్రస్తావించిన రాహుల్, శుద్ధీకరణ పేరుతో దళితులను అంటరానివారిగా చూపుతున్నారని విమర్శించారు. శుద్ధీకరణ అనేది అంటరానితనానికి మరో పేరు అంటూ అభిప్రాయపడ్డారు. 'దళితులు తాకకూడని వారు, అపవిత్రులు అన్న భావనను ఇది వ్యక్తం చేస్తోంది. రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. అలాంటి చర్యలు నేరం' అని రాహుల్ అన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చెయ్యండి.
- సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి
- ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**హనుమకొండ జిల్లా, విశాలజ్యోతి:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి విమర్శించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే 1920 అక్టోబర్ 31న ఎఐటియుసి ఆవిర్భవించిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే 'వ్యాపారం సులభతరం' పేరుతో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26, 000 చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణను నిలిపివే యాలని కోరారు. కార్మిక చట్టాలను కచ్చితం గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6 నుంచి 8వ తేదీ వరకు కరీంన గర్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు, ఈ రాష్ట్ర మహాసభలను కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యు లు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. ఎ. స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటీ రాజేం దర్, కర్రె బిక్షపతి, నాయకులు పూజారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

- జి.జే.సి. ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి
- క్రీడాలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయి
- జూనియర్ కాలేజీలో మేజర్ ధ్యాన్ చంద్ 121 జయంతి వేడుకలు




**జనగామ జిల్లా, విశాలజ్యోతి:** జనగామ ( ధర్మ కంచ ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నాముని పావని కుమారి అధ్యక్షతన మరియు క్రీడా ఇంచార్జి రవిప్రసాద్ ఆధ్వర్యంలో భారత హాకీ మాంత్రికుడు, ది మెజీషియన్ మేజర్ ధ్యాన్ చంద్ 121 వ జయంతిని మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని క్రీడా విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించి, ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడా ద్వారా భారత్ కు ఒలింపిక్స్ లో మూడు బంగారు పథకాలు సాధించాడని, భారత ప్రభుత్వం పద్మ భూషణ్ ద్వారా అతనిని సత్కరించిందని తెలుపుతూ విద్యార్థులశీదరూ కూడా క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ పావని మేడం సూచించారు. కళాశాల క్రీడా ఇంచార్జి మరిపెల్ల రవి ప్రసాద్ మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండాలని క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోదపడతాయన్నారు. ప్రపంచంలోనే భారత దేశంలో అత్యధిక శాతం యువత ఉందని కావున విద్యార్థులారా మీరందరూ మీకు నచ్చిన క్రీడాలలో పాల్గొని శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవా లన్నారు. భారత ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం క్రీడాలకు ప్రాధాన్యం ఇస్తుందని అదేవిధంగా ధ్యాన్ చంద్ కి భారతరత్న పురస్కారాన్ని అందించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ వై.శ్రీకాంత్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, డాక్టర్ వరుధిని, గణేష్, తిరుమలేష్, ఇశ్రాత్ భాను,ర జిత, ప్రియదర్శిని, రేఖ, కరుణాకర్, నాగే ందర్, కాపర్తి శ్రీనివాస్, సురేష్,జ్యోతి, సబిహా బేగం అ, నాజిన్ అధ్యాపకేతర బృందం ప్రస న్న, శ్రీనివాస్, రవి మరియు విద్యార్థులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్




- 10 తులాల బంగారం స్వాధీనం.
- నవీపేట్ రైల్వే స్టేషన్‌లో పట్టుకున్న నందిపేట్ పోలీసులు.

**నిజామాబాద్, విశాలజ్యోతి ఆగస్టు 29:** నిజామాబాద్ జిల్లాలో పోలీసులు సంచలన కేసును ఛేదించారు. నందిపేట్ పీఎస్ పరిధిలో ఫిబ్రవరిలో జరిగిన చోరీ కేసులో అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేశారు. సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో నవీపేట్ రైల్వే స్టేషన్‌లో నిందితుడిని పట్టుకున్నారు. అతడి నుంచి 10 తులాల 8 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

**మహారాష్ట్ర, కర్ణాటకలోనూ కేసులు**

నిందితుడిని మహారాష్ట్రలోని పర్భణి జిల్లా దర్గా రోడ్ కుర్బాన్ అలీషా నగర్‌కు చెందిన షేక్ ఖయ్యూమ్ రఫిక్ బేగ్ అలియాస్ షేక్ ఖయ్యూమ్ షేక్ రఫిక్ (23)గా గుర్తించారు. వృత్తిరీత్యా లేబర్. గతంలో మహారాష్ట్ర కొత్వాలీ, కర్ణాటక బీదర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.

**నాలుగు పిస్టళ్లు స్వాధీనం - మూడేళ్లు జైలు**

2023లో మహారాష్ట్ర కొత్వాలీ పరిధిలో నిందితుడి నుంచి నాలుగు పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నారు. వివిధ కేసుల్లో మూడేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. పర్భణి కొత్వాలీ పరిధిలో పిస్టల్ విక్రయ కేసులో ఇప్పటికీ పరారీలో ఉన్నాడు.

**చాకచక్యంగా పట్టివేత**

నందిపేట్‌లో చోరీ చేసిన బంగారాన్ని విక్రయించేందుకు నిజామాబాద్ వైపు వెళ్తుండగా ముందస్తు సమాచారంతో ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి నేతృత్వంలో నవీపేట్ రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో విచారించగా నందిపేట్‌లో చేసిన చోరీని అంగీకరించాడు.మొత్తం 10 తులాల 8 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, నందిపేట్ ఎస్ఐ వినయ్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుళ్లు అనిల్, శ్రీనివాస్, షబ్బీర్, మహిపాల్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ వో

**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి (వర్ధన్నపేట) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి గారు సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ రిపోర్టులు, రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఫార్మసీ మరియు ల్యాబొరేటరీలను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.తదనంతరం పల్లె దవాఖానల వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పల్లె దవాఖానల్లో ఓపీ శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు స్థానికంగానే అవసరమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఫార్మసీలో మందుల నిర్వహణలో ఫస్ట్ ఇన్ - ఫస్ట్ అవుట్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని, ఎక్స్‌పైరీ తేదీ సమీపంలో ఉన్న మందులను ముందుగా వినియోగించాలని సూచించారు. అన్ని అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా తగిన నిల్వలు నిర్వహించాలని ఆదేశించారు. ల్యాబొరేటరీలో సేకరించిన రక్త నమూనాలను నిర్దేశిత విధానంలో సక్రమంగా టీ - హబ్ డయాగ్నొస్టిక్స్ కేంద్రానికి పంపించాలని సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో నిర్దేశించిన కీలక పారామీటర్లలో పురోగతి సాధించాలని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని సూచించారు. టీబీ వ్యాధి గ్రస్తులు, మధుమేహం మరియు రక్తపోటు ఉన్న రోగులకు అవసరమైన మందులు సక్రమంగా అందేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానలు మరియు ఆమ్ కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బంది కి సూచించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు మరియు వ్యర్థ మొక్కలను స్వయం గా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి గారు దగ్గరుండి తొలగింపజేసి, పరిసరాల పరిశుభ్రతపై సిబ్బందికి అవ గాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూ టీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆర్. రాజమౌళి, స్థాని క వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, ఎంఎల్ హెచ్ ఈఓ సదానం దం, ఎం ఎల్ ఎచ్ పి లు మరియుఇతర వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు






# క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తా



స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభోత్సవంలో ఎంపీ కావ్య.

**హనుమకొండ జిల్లా, విశాలజ్యోతి:** హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. స్విమ్మింగ్ వంటి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగు తాయని పేర్కొన్నారు. జిల్లాలోని క్రీడాకా రులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ తెలిపారు. ఈ స్విమ్మింగ్ పూల్‌ను క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొ న్నారు.

# ప్రారంభమైన గోదావరి పుష్కర పనులు

- ఘాట్ల నిర్మాణాలకు శ్రీకారం
- ముడుదశల్లో ఘాట్ నిర్మాణాలు
- రూ.46.65 కోట్లు నిధులతో పనులు
- భూమి పూజలో పాల్గొన్న కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్







**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** భద్రాచలంలో వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలు - 2027 కోసం ఏర్పాట్లలో భాగంగా ఘాట్ల నిర్మాణాలు శనివారం ప్రారంభమైనాయి.గోదావరి నది ఆయకట్టు పరివాహక ప్రాంతంలో ప్రారంభించిన ఈ పుష్కర పనుల కోసం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో వేద పండితులు జిల్లా కలెక్టర్, భద్రాచలం ఎమ్మెల్యేతో పూజలు నిర్వహించారు. అనంతరం జేసీబీ సహాయంతో మట్టిని తీసి పుష్కర పనులను అంగరంగ వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027కు మూడు విడతలుగా పనులను శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా తొలి విడుత పనులు రూ.46.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. రెండో విడత పనులు రూ.1.75 కోట్లు, మూడో విడత పనులు రూ.60 లక్షలు మొత్తం రూ.49కోట్లతో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని తెలిపారు. వచ్చే ఈడాది మార్చి నెలలోపు ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని వెల్లడించారు. మొదట భద్రాచలంలో పుష్కర ఘాట్ పనులు అనంతరం దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, బూర్గంపాడు మండలంలో మోతే పట్టి నగర్ ప్రాంతాలలో ఘాట్ పనులు కొనసాగుతాయన్నారు. చివరగా ములుగు జిల్లాలోని చిన్నరావిగూడెం, రామానుజావరం, రామచంద్రాపురం ప్రాంతాలలో పుష్కర ఘాట్ పనులు జరగనున్నాయని తెలిపారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో వచ్చే ఏడాది 2027 జూన్, జూలై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సరిహద్దు ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి మరమ్మత్తు పనులు రూ.351 కోట్లతో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న దేవాలయ మరమ్మత్తు పనులపై జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు సమీక్షిస్తూ పనులు వేగవంతంగా చేపడుతునట్లు తెలిపారు. అదేవిధంగా గోదావరి పుష్కర పనులు సకాలంలో పూర్తిచేసేలా వివిధ శాఖల అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్నానాల ఘాట్, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

భద్రాచలం ప్రాంతాన్ని కంటికి ,రెప్పలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం టెంపుల్ ఈవో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ మహేశ్వర రావు, డీఈ సబ్ డివిజన్ -1 భాగ్యరాజ్ రాథోడ్, ఈఈ జానీ,భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణ, పంచాయతీ ఈవో శ్రీనివాస్, తహసీల్దార్ రవి, వార్డు సభ్యులు సుబ్బారావు, స్థానికులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్, ఏఈఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కొక్క దివ్యాంగునికి రూ.66 వేలు బాకీ పడ్డవ్ రేవంత్ హరీశ్ రావు

**భోగాపురం,:** యువత ఓటు హక్కు పొందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. భోగా పురంలో శనివారం ఆయన పర్యటించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, బొల్లివీధి ప్రాథమిక పాఠశాలలోని పో లింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 18 నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న 82వేల మందికి పైగా కొత్తగా ఓటర్లగా నమోదు కావల్సి ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరంతా ఓటు హక్కు పొందేందుకు కళాశాలల్లో అవగాహన సదస్సులు, ఓటర్ క్లబ్స్, ర్యాలీలు, శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అక్టోబరు 3లోగా ఎక్కువ మందిని కొత్త ఓటర్లగా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పామన్నారు. అక్షర దోషా లు, ఇంటిపేర్లలో తేడాలు, చిన్నచిన్న తప్పులు ఉన్న లక్షా 23వేల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చామన్నారు. ఇప్ప టికే 45శాతం నోటీసులపై విచారణ చేశామని, ఇంకా 55 శాతం చేపట్టాల్సి ఉందన్నారు. సర్ పొగ్రాం అక్టోబరు 3కు జరుగుతుందని, నోటీసులకు స్పందించని వాటిపై ఏమి చేయాలో తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆసయ్య, తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో, డీడీ స్వరూ పరాణి, సీఐ కె.దుర్గాప్రసాదరావు, ఆర్ఐ వేణుగోపాలకృష్ణ, నాయకులు బొల్లునాథ్, పసుపులేటి లోకేశ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న ప్రభుత్వం

- ఫీజుల బకాయి - బీజేపీ లడాయిలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- వరంగల్ చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష.




**వరంగల్, విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు, ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా వరంగల్ చౌరస్తాలో బీజేవైఎం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో రూ. 15 వేల కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను గాలి కొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేని ఏకైక దుస్థితి ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఉందంటూ ఆయన దుయ్యబట్టారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోని పక్షంలో ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల, మరో వైపు ఆయుష్ వైద్య విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక వైఖరిని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పద జీవో 97 వల్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు, ఈసెట్ రాసే విద్యార్థుల భవిష్యత్తు తీవ్ర ఆందోళనలో పడిందని మండిపడ్డారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా విద్యా రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన పరుస్తోందని ధ్వజమెత్తారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఆయుష్ విద్యార్థులకు అత్యంత తక్కువ స్టైపెండ్ ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎండగట్టారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలపై పోరాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్రరావు గారిని అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, నిరసనలను పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల తలరాతలు మారలేదని, విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. వెంటనే జీవో 97ను రద్దు చేయాలని, ఆయుష్ విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతామని గంట రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిజేపి నాయకులు, బీజేవైఎం నాయకులు, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు, మహిళా మోర్చా నాయకులు, స్సీ మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, మరియు మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్



**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపల్ కేంద్రం లో ఏ టు జెడ్ మెడికల్ షాప్ నిర్వాహకుడు పల్లెర్ల రమేష్ మూడు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి పరిస్థితి విషమించడంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులతో వరంగల్ లోని ఆరుష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమేష్ ను పరామర్శించి ఆత్మహత్య కారణాలను తెలుసుకోవడానికి ప్రయత్నించారు. వడ్డీ వ్యాపారం చేసే ఐదుగురు వ్యక్తులు ఇబ్బంది గురి చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు హుస్సేన్ తెలిపారు. హుస్సేన్ మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి హ్యూమన్ రైట్స్ సభ్యులు అండగా ఉంటారని భరోసా ఇస్తూ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వడ్డీలతో సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పట్ల హ్యూమన్ రైట్స్ తరపున పోరాటం చేస్తామని, అక్రమంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుని అశోక్ గౌడ్, గంధం లాలయ్య,కుంభం మహేష్ గౌడ్.,పెద్ద వంగర మండల చైర్మన్ కుమార్ రామ్మూర్తి, గట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

- పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**తొర్రూరు, విశాలజ్యోతి:** భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న “కాంగ్రెస్ 1000 రోజులు పాలనపై -- బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాల” కార్యాచరణపై తొర్రూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. మండలంలోని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి గ్రామంలో కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. పార్టీ కార్యక్రమాల విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదవ సమాజ ఆత్మగౌరవాన్ని కాపాడాలి

- తెలంగాణ పశుసంవర్ధక అభివృద్ధి సంస్థ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్.
- సదర్ ఉత్సవాలను 612 మండల కేంద్రాలకు విస్తరించాలి.
- యాదవ కమ్యూనిటీ క్లబ్‌కు 2 ఎకరాల స్థలం కేటాయించాలి.



**హైదరాబాద్, విశాలజ్యోతి :** యాదవ సమాజ ఆత్మగౌరవం, సాంస్కృతిక వికాసానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ పశుసంవర్ధక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. సింగం చరణ్ కౌశిక్ యాదవ్ అన్నారు. ఈ మేరకు పలు ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని గురువారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన సదర్ ఉత్సవాలను రాష్ట్రంలోని 612 మండల కేంద్రాలకు విస్తరించాలని, ప్రతి మండల కేంద్రంలో ఉత్సవాల నిర్వహణకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో యాదవ సమాజ సాంస్కృతిక, సంప్రదాయాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతంలో యాదవ కమ్యూనిటీ క్లబ్ ఏర్పాటు కోసం రెండు ఎకరాల హెచ్ ఎం డి ఏ భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. యాదవ సమాజానికి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ క్లబ్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తొలి మహిళా స్వాతంత్ర్య సమరయోధురాలిగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి యాదవ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని కోరారు. సైదాబాద్ ఫ్లైఓవర్‌కు సంగం లక్ష్మీబాయి యాదవ్ పేరు పెట్టడంతో పాటు, ఐఎస్ సదన్ జంక్షన్ వద్ద ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. యాదవ సమాజానికి సంబంధించిన ఈ ప్రధాన డిమాండ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు డా. చరణ్ కౌశిక్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# ఆసరా ఆన్లైన్ గడువును పొడిగించాలి

- కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆసరా పెన్షన్స్ ఆన్లైన్ గడువును రెండు వారాలకు పెంచాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఆగస్టు 31తో ఆన్లైన్ గడువు ముగుస్తుండటంతో ఈ మధ్యలో చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రము ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితర పత్రాలను సమకూర్చుకునే గడు లేక అర్హులైన వితంతు పెన్షన్ ఆశాభావులు మనో వేదనకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈనెల 31 గడువు తేదీని మరొక రెండు వారాలకు పెంచాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వయసు పెరిగే కొద్దీ కండరాలు బలహీనపడుతున్నాయా ఇది తెలుసుకోండి

వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. ముఖ్యంగా కండరాల బలం, పరిమాణం క్రమంగా తగ్గడం వల్ల రోజువారీ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితినే సార్కోపెనియా అంటారు. వయసు పెరిగే కొద్దీ దీని ముప్పు కూడా ఎక్కువవుతుంది. చాలామంది కండరాల బలహీనతను వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మార్పుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ కండరాల బలం గణనీయంగా తగ్గడం వల్ల నడవడం, మెట్లు ఎక్కడం, కుర్చీలోంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారవచ్చు. అందుకే సార్కోపెనియా లక్షణాలను ప్రారంభంలోనే గుర్తించడం చాలా ముఖ్యం.




**సార్కోపెనియా ఎందుకు వస్తుంది**

సార్కోపెనియా ప్రధానంగా వయసుతో సంబంధం ఉన్న కండరాల నష్టం. వయసు పెరిగే కొద్దీ శారీరక చురుకుదనం తగ్గడం, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, ముఖ్యంగా తగినంత ప్రొటీన్ అందకపోవడం వంటి కారణాలు కండరాల బలహీనతకు దారితీయవచ్చు. అలాగే హార్మోన్లలో మార్పులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, మధుమేహం వంటి వ్యాధులు, శరీరంలో జరిగే కొన్ని వాపు ప్రక్రియలు కూడా కండరాల ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు.

**సార్కోపెనియా ప్రారంభ లక్షణాలు ఇవే**

సార్కోపెనియా ప్రారంభ దశలో లక్షణాలు చాలా స్వల్పంగా ఉండొచ్చు. దీంతో చాలామంది వాటిని పెద్దగా పట్టించుకోరు. అయితే ఈ కింది లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. చేతులు, కాళ్లలో కండరాల బలం తగ్గడంమెట్లు ఎక్కడంలో ఇబ్బంది పడటం
కుర్చీలోంచి లేవడానికి ఎక్కువ శ్రమ పడటం
నడిచేటప్పుడు బ్యాలెన్స్ తప్పడం
తరచూ పడిపోతామేమోననే భయం కలగడం
త్వరగా అలసిపోవడంకారణం లేకుండా బరువు తగ్గడం

ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన సార్కోపెనియా ఉన్నట్లు నిర్ధారించలేం. ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఇలాంటి లక్షణాలకు కారణం కావచ్చు. అందువల్ల అనుమానం ఉంటే వైద్యులను సంప్రదించి సరైన పరీక్షలు చేయించుకోవడం మంచిది.

సార్కోపెనియాను ఎలా నియంత్రించాలి? సార్కోపెనియాను పూర్తిగా నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ముఖ్యం. కండరాల బలాన్ని కాపాడుకోవడానికి వైద్యులు, ఫిజియోథెరపిస్టుల సూచనల మేరకు శక్తి పెంచే వ్యాయామాలు (స్ట్రెంగ్త్ ట్రైనింగ్) చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా సమతుల్య ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తగినంత ప్రొటీన్, విటమిన్ డి, కాల్షియం అందేలా చూసుకోవాలి. అయితే ప్రతి ఒక్కరి పోషక అవసరాలు భిన్నంగా ఉంటాయి కాబట్టి, సప్లిమెంట్లు తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. తగినంత నిద్ర, రోజువారీ శారీరక చురుకుదనం, ధూమపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు కూడా కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి.

# శాకాహారులకు ప్రోటీన్లను అందించే అత్యుత్తమ ఆహారం ఇది రోజూ తీసుకుంటే ఎంతో మేలు



శాకాహారులు, వీగన్లు రోజువారీ ఆహారంలో తగినంత ప్రొటీన్ పొందేందుకు ఎన్నో మొక్కల ఆధారిత ఆహారాలను ఎంచుకుంటారు. అయితే ప్రొటీన్‌తోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు వంటి పలు పోషకాలను ఒకేసారి అందించే చిన్న విత్తనం ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టిని ఆకర్షిస్తోంది. అదే హెంప్ హార్ట్స్. పొట్టు తొలగించిన హెంప్ విత్తనాలు తినడానికి సులభంగా ఉండటంతో పాటు, తక్కువ పరిమాణంలోనే పలు ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. హెంప్ హార్ట్స్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది. సుమారు రెండు టేబుల్ స్పూన్ల హెంప్ హార్ట్స్‌లో 8.4 గ్రాముల వరకు మొక్కల ఆధారిత ప్రొటీన్ లభిస్తుంది. అలాగే శరీరానికి అవసరమైన మొత్తం తొమ్మిది ఎసెన్షియల్ అమైనో యాసిడ్లు ఇందులో ఉంటాయి. అందువల్ల వీటిని కంప్లీట్ ప్రొటీన్ అందించే ఆహార వనరుగా తీసుకోవచ్చు. ముఖ్యంగా శాకాహారులు, వీగన్లకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

**అమైనో యాసిడ్లు అధికం..**

హెంప్ హార్ట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ కూడా సహజంగా సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలు సడలించడంలో, రక్తప్రసరణ సక్రమంగా ఉండటంలో, సాధారణ రక్తపోటు నియంత్రణకు తోడ్పడటంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. వీటిలో ప్రొటీన్ మాత్రమే కాకుండా మెగ్నీషియం, ఒమెగా-3 వంటి పోషకాలు కూడా లభిస్తాయి. సుమారు 25 గ్రాములు లేదా రెండు టేబుల్ స్పూన్ల హెంప్ హార్ట్స్‌లో దాదాపు 175 మిల్లీగ్రాముల మెగ్నీషియం, 2.5 గ్రాముల ఏఎల్ఏ ఒమెగా-3 లభిస్తుంది. ఇందులో ఏఎల్ఏ, ఎల్ఏ, జీఎల్ఏ వంటి కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. హెంప్ హార్ట్స్‌లో ఒమెగా-6 నుంచి ఒమెగా-3 నిష్పత్తి సుమారు 2.5:1 నుంచి 3:1 వరకు ఉంటాయి. హెంప్ హార్ట్స్‌లోని పోషకాల కలయిక వాటిని చిన్న పరిమాణంలోనే ఎక్కువ పోషకాలను అందించే ఆహారంగా మారుస్తుంది. ప్రొటీన్, మెగ్నీషియం, ఏఎల్ఏ, జీఎల్ఏ, అర్జినైన్ వంటి పోషకాలు ఇందులో ఉండటం వల్ల రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవచ్చు.

**శరీరంలోని వాపులు తగ్గేందుకు..**

హెంప్ హార్ట్స్‌లోని కొవ్వు ఆమ్లాలు శరీరంలోని వాపు సంబంధిత ప్రక్రియలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా జీఎల్ఏ వాపును నియంత్రించే మార్గాల్లో భాగస్వామ్యం అవుతుందని, వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మం, గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. హెంప్ విత్తనాలకు భారతీయ సంస్కృతి, పురాణాలతో కూడా ఒక ఆసక్తికరమైన సంబంధం ఉంది. సముద్ర మథనం సమయంలో ఉద్భవించిన హాలాహల విషాన్ని లోకరక్షణ కోసం పరమశివుడు స్వీకరించి తన కంఠంలో నిలుపుకున్న కథ తెలిసిందే. ఈ కారణంగానే శివుడిని నీలకంఠుడిగా పిలుస్తారు. హెంప్ మొక్కకు సంబంధించిన విత్తనాలపై కూడా ఈ పురాణగాథతో ముడిపడిన సాంస్కృతిక ప్రస్తావనలు ఉన్నాయి.

**పెద్ద మొత్తంలో అవసరం లేదు..**

రోజువారీ ఆహారంలో హెంప్ హార్ట్స్‌ను పెద్ద మొత్తంలో తీసుకోవాల్సిన అవసరం లేదు. మొదట ఒక టేబుల్ స్పూన్ అంటే సుమారు 12 నుంచి 13 గ్రాములతో ప్రారంభించాలి. వీటిని పెరుగు, ఓట్స్, స్మూతీలు, సలాడ్లు వంటి ఆహారాల్లో కలుపుకోవచ్చు. అలాగే పప్పు, చిల్లా పిండిలో లేదా గోధుమ పిండిలో కూడా హెంప్ హార్ట్స్‌ను కలిపి తీసుకోవచ్చు. ఇలా సాధారణంగా తీసుకునే ఆహారాల్లోనే వీటిని చేర్చుకోవడం ద్వారా అదనంగా మొక్కల ఆధారిత ప్రొటీన్‌తో పాటు మెగ్నీషియం, ఒమెగా-3 తదితర పోషకాలను ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని రోజువారీ డైట్‌లో చేర్చుకునే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, ఆహార అలవాట్లను పరిగణనలోకి తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

విశాలజ్యోతి
PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# రేవంత్ రెడ్డి మాటల్ని సీరియస్‌గా తీసుకోవద్దు

## సురేఖ పదవికి ఢోకా లేదు



**వరంగల్ :** కాంగ్రెస్‌లో వర్గపోరు, వచ్చే ఎన్నికల్లో పోటీపై చెలరేగుతున్న వివాదాలపై పీసీసీ చీఫ్ మహే ష్ కుమార్ గౌడ్ స్పందించారు. ఇటీవల హాట్ టాపిక్‌గా మారిన పరకాల అసెంబ్లీ టికెట్‌పై మాట్లాడిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల్ని సీరియస్‌గా తీసుకోవా ల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రేవంత్ చెప్పినంత మాత్రాన సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి మళ్లీ టికెట్ ఇవ్వరు కదా అని మహేశ్ కుమార్ పేర్కొన్నారు.పరకాల టికెట్‌పై సీఎం రేవంత్ రెడ్డి మాటే ఫైనల్ కాదని, అధిష్టానం నిర్ణయిస్తుందని చెప్పిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంత్రి కొండా సురేఖ పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె పదవి సేఫ్ అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ మంత్రివర్గంలో బీసీలకు సరైన వాటా దక్కలేదని పేర్కొన్న ఆయన.. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లానని వెల్లడించారు. 'తెలంగాణలో మంత్రి పదవుల కేటాయింపులో బీసీలకు తగిన న్యాయం జరగలేదని రాహుల్ గాంధీకి చెప్పాను. అలాంటప్పుడు సురేఖను మంత్రి పదవి నుంచి ఎందుకు తొలగిస్తాం?' అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. అంతే కాదు తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు వంద శాతం అమలు కావడం లేదని అంగీకరించారు పీసీసీ అధ్యక్షుడు.

ఉమ్మడి వరంగల్ పర్యటనలో భాగంగా పరకాల సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి రేవూరి ప్రకాశ్ రెడ్డికే టికెట్ ఖాయమని అన్నారు. దాంతో.. మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత 2028లో నేనే పరకాల ఎమ్మెల్యే అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.

ఆమె పోస్ట్‌పై.. కొండా సురేఖపై పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు కూడా. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్.. అదేం లేదని చెప్పడం గమనార్హం

# అమెరికన్ యూనివర్శిటీ నుంచి

## డాక్టరేట్ అందుకున్న అభినవ సంతోష్



**తాండూర్ :** తాండూర్ మండల కేంద్రానికి చెందిన అభినవ కల్చరల్ సోషల్, స్పోర్ట్స్ ,ఎడ్యుకేషనల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశెట్టి సంతోష్ కుమార్ అంతర్జాతీయ స్థాయిలో గౌరవ డాక్టరేట్ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు.శనివారం పుదుచ్చేరిలోని కంబన్ కలైరంగం ఆడిటోరియంలో యునైటెడ్ అమెరికన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్, తమిళనాడు మాజీ న్యాయమూర్తి డాక్టర్ కే వెంకటేశన్ అధ్యక్షతన 'సామాజిక నాయకులు, దార్శనికుల – 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సంతోష్ కుమార్ 30 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, పేదలకు సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. సంతోష్ కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# పీఆర్సీ సాధనకై సెప్టెంబర్ 6న ఉద్యోగుల సంకల్ప సభ



**హైదరాబాద్:** పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల పీఆర్సీ, డీఏల సాధనతో పాటు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో సెప్టెంబర్ నెలలో పలు ఉద్యమ కార్యక్రమాలను చేపట్టాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీలోని భాగస్వామ్య సంఘాలతో హైదరాబాద్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, పెండిం గ్ డిమాండ్లు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ మీడియాకు వెల్లడించారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1ను సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలని జేఏసీ నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆరోజున రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఛైర్మన్ పిలుపునిచ్చారు.సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏల సాధనకై సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉద్యోగుల సంకల్ప సభ నిర్వహించనున్నట్లు నేతలు తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమార్, డిపార్ట్‌మెంటల్లీ డిఫరెంట్లీ బుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హబీబుద్దీన్, బాలస్వామి, జగదీష్ రెడ్డి, మూర్తి తదితర భాగస్వామ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రాప్ హాలిడే ఏపీలో

## క్రాప్ ఫెస్టివల్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగంలో అవలంభిస్తున్న విధానం వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఏపీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండడంతో తెలంగాణలో క్రాప్ హాలిడే కు సిద్ధమవుతుండగా ఏపీలోలో మాత్రం పండుగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు తరలిస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలో ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీరును తీసుకునే ధైర్యం చేసేది కాదని వెల్లడించారు. వెలిగొండ టన్నెల్ పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి కాగా దానితో సమానంగా ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ ఇంకా పూర్తి కాలేదని విమర్శించారు.నికర జలాల నుంచి 11 టీఎంసీ లు వెలిగొండ ద్వారా సాగునీరు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం చెబుతున్నా కానీ, దానికి మించి తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు రైతుల మీద ప్రేమ ఉంటే వెలిగొండ ప్రాజెక్ట్ కు నికర జలాల నుంచి నీళ్లు తీసుకోకుండా వరద జలల నుంచి మాత్రమే నీళ్లు తీసుకోవాలని ఏపీకి సూచించాలని కోరారు. కాళేశ్వరంలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఎస్ఏ మాత్రం క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చిందని గుర్తు చేశారు.జిల్లాలో ఉన్న రిజర్వాయర్లలో 60 టీఎంసీ ల నీరు నింపేందుకు అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఆందోళన కార్యక్రమలు చేపటనున్నా మని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆంజనేయులు, రహమాన్, మాజీ జడ్పీటీసీ నరేందర్, మాజీ ఎంపీపీ బాలరాజు, సింగిల్ విండో చైర్మన్లు రాజేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు , నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో కాదు ముమ్మాటికీ కాంగ్రెస్

## సృష్టించిన కరువే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




**సూర్యాపేట :** రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. కాలమో, ఎల్‌నినోతో వచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ సృష్టించిన కరువే నని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై ప్రభుత్వానికి దున్నపోతుపై వాన పడ్డట్టుందని ఆరోపించారు. పాము తన పిల్లలను తానే చంపుకున్నట్లు.. కాంగ్రెస్ తెలంగాణ రైతాంగాన్ని చంపుతుందని విమర్శిం చారు.ప్రపంచ మ్యాప్‌లు పరిశీలించడంకృష్ణా, గోదావరి నీళు ఎట్లా పోతున్నాయో కేటీఆర్, తాము కళ్లకు కట్టినట్లు చూపించినం. సుందిళ్ల, అన్నారం బ్యారేజులు మంచిగున్నాయని సెంట్రల్ వాటర్ కమిషనే స్పష్టంగా తెల్చింది. 75 రోజుల్లో గోదావరిలో 150 టీఎంసీ నీళ్లను వృధాగా సముద్రం పాలు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో 150 టీఎంసీల నీటిని ఆంధ్రా పాలు చేశారని ఆరోపించారు.ఆంధ్ర సీఎం అనధికార ఉత్తరులతో అక్రమం గా నీళ్లను దోచుకు పోయారని విమర్శిం చారు. వంద శాతం రేవంత్ రెడ్డి అనుమతి తోనే జరుగుతుందని పేర్కొన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే సాగర్ గేట్లు కొంతమేరా వదిలిపెట్టారని వివరించారు. కుడికాలువకు నీళ్లిచ్చి ,ఎడమ కాలువకు ఎందుకు ఇస్తలేరని మంత్రులకు అడిగే సోయి కూడా లేదని తెలిపారు.కేసీఆర్ నాయకత్వంలో రైతాంగానికి న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని వెల్లడి ంచారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, నియోజకవర్గం ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు‌రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**సిరిసిల్లఅర్బన్:** పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్‌ను విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం బీజేపీ జిల్లా కమిటీ ఆ?ధ్వర్యంలో ఫీజు బకాయి– బీజేపీ లడాయి దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో ఫీజురీయంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలంటూ నినాదాలు చేయడంతోపాటు ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలిపారు. ఈ దీక్షలో పాల్గొన్న గోపీ మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తం గా చదువుకుంటున్న 40లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్‌లో పెట్టడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాలల్లో చదువుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్‌లను ఇవ్వకుండా యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. వెంటనే ఫీజురీయిం బర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

దీక్షా శిబిరంలో జిల్లా ఇన్‌చార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లాఅధ్యక్షు డు రాగుల రాజిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యానరాంప్రసాద్, ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి, మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రంరెడ్డి, మీరాల్‌కార్ బాలాజీ, సౌల్ల క్రాంతి, వెన్నమనేన శ్రీధర్‌రావు, రేగులసంతోష్‌బాబు, మాలోత్ సాయికిరణ్ నాయక్, జలపతిరెడ్డి, కర్నె హరీష్ పాల్గొన్నారు

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం

## విఫలం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ :** ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకే సెప్టెంబర్ ఒకటి నుంచి 8వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడతున్నట్లు బీఆర్ఎస్ మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిరసన కార్యక్రమాల విజయవంతంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రభుత్వ విధానాలు అర్థంచేసుకోవడంకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు , 420 హామీలతో గద్దెనెక్కి వాటిని విస్మరించారని ఆరోపించారు. చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల కు వచ్చిన తర్వాత ఉద్యోగస్తులతోపాటు రిటైర్మెంట్ ఎంప్లాయిస్ ను ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మాట మార్చిందని అన్నారు.ప్రజలను డైవర్షన్ చేసి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావును తిట్టడమే సీఎం రేవంత్ లక్ష్యంగా పెట్టుకున్నాడని అన్నారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పెందుర్తి నుంచి శెట్టిపల్లి వరకు రోడ్డు కోసం రూ.18 కోట్లు రీ బిటి కోసం మంజూరు చేస్తే తండాలను పిలిచి అగ్రిమెంట్ చేసి, నేడు పనులను నిలిపివేసినట్లు ఆరోపించారు. రోడ్డు నిర్మించాలని కోరుతూ ఈనెల 31 న వెల్దుర్తి నుంచి శెట్పల్లి వరకు పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బాలికల భద్రతకు భరోసా

**వాంకిడి:** విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలు.. ఇలా ఎక్కడ చూసినా బాలికలపై ఇటీవల వేధింపులు, అనుచిత ప్రవర్తనలు పెరిగిపోతున్నాయి. కుటుంబ ప్రతిష్టకు భంగం కలుగుతుందనో, నిందితుల బెదిరింపులకు భయపడో చాలా మంది పోలీస్టేషన్లలో ఫిర్యాదు చేసేందుకు జంకుతున్నారు. దీన్ని ాగా చేసుకు ఆకతాయిలు మరింత రెచ్చిపోతున్నారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేస్తూ... బాధితుల వివరాలు బయటకు రాకుండా నేరుగా ఢిల్లీ నుంచే నిందితుల ఆట కట్టించేలా కేంద్ర ప్రభుత్వం సరికొత్త డిజిటల్ ఆయుధాన్ని రంగంలోకి తెచ్చింది. ప్రత్యేక పోర్టల్ ద్వారా బాలికలకు భరోసా కల్పిస్తోంది.

నివారణలో కేంద్ర ప్రభుత్వం అనే వెబ్‌సైట్ ను తెచ్చింది. వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే హోమ్ పేజీపై ఫిర్యాదుల విభాగం కనిపిస్తుంది. ఈ బాల్ నిదాన్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. సంఘటన వివరాలు, ప్రదేశాన్ని నమోదు చేసి ఘటనకు సంబంధించిన ఫొటోలు, ఆడియో, వీడియో క్లిప్పింగులు ఉంటే అప్‌లోడ్ చేసి సబ్‌మిట్ చేయాలి. ఈ పోర్టల్‌లో ఫిర్యాదులపై ఢిల్లీలోని కేంద్ర ప్రత్యేక బృందం పర్యవేక్షణలో విచారణ సాగుతుంది.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.